
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 1 మార్చి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఈవిఎంల గోడౌన్లలో తనిఖీ



ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్థానిక ఆర్‌డిఒ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈ.వి.యం, వివి ప్యాట్ గోడౌన్లను జిల్లా కలెక్టర్ ఎం .హరి నారాయణన్ గురువారం తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా మూడు గోడౌన్లకు సీల్స్ సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేశారు. గోడౌన్ ఇతర గదుల్లో గత ఎన్నికలకు సంబంధించి నిరుప యోగంగా ఉన్న మెటీరియల్ ను త్వరగా డి స్పోస్ చేయాలన్నారు. ఈ సాధారణ ఎన్నికలు ముగిశాక ఈవీఎంలను అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా భద్రపరచడానికి అనువుగా కంపార్ట్మెంట్లు ఏర్పాటు చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల్లూరు ఆర్డీవో మాలోల, తాసిల్దార్ వెంకటే శ్వర్లు డిటి అశోక్ పాల్గొన్నారు.

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా వైసిపికి తలనొప్పిగా మారింది. వైసిపి తరుపున ఎంపి అభ్యర్థిగా ఎవరూ ముందుకు రావడం లేదు. జిల్లాకు సంబంధం ఉండి, ఆర్థికంగా బలంగా ఉన్న నేతల కోసం చాలా రోజులు ప్రయత్నాలు చేస్తున్నారు. మా కొద్దు సార్ వదిలేయండి అంటూ ప్రాధేయపడుతున్నా అందరిని పోటీ చేయాలని పార్టీ నాయకత్వం కోరుతోంది. రేపు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో చేరిన వెంటనే అభ్యర్థి ప్రకటించాలని చూస్తుంది. వేమిరెడ్డి తన రాజకీయ చతురత కొనసాగిస్తున్నారు. కందుకూరు ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని రామారావు తాను పోటీచేస్తున్నట్లు ప్రకటించారు. టిడిపిలోకి వలసలు కొనసాగు తుండడంతో ఆపార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారు.

మా కొద్దు సార్.. వదిలేయండి..!

- వైసిపి ఎంపి అభ్యర్థి కోసం ఆరాటం
- రేపు చంద్రబాబు సమక్షంలో విపిఆర్ టిడిపిలోకి..
- కందుకూరు ఎంఎల్‌ఎతో ప్రత్యేక భేటీ
- రసవత్తరంగా జిల్లా రాజకీయం

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

వైసిపి ఎంపి అభ్యర్థి కోసం భారీ కసరత్తులు చేస్తుంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేసిన తరువాత అల్లూరు ప్రాంతానికి చెందిన దేవరెడ్డి సుధాకర్‌రెడ్డి, గూడూరుకు చెందిన బొమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి, విజయసాయిరెడ్డి అల్లుడు అరవింద్ శరత్‌చంద్రారెడ్డిలను ప్రయత్నాలు చేస్తున్నారు ముగ్గురు తాము పోటీచేయలేమని చెప్పినా ఆపార్టీ ప్రయత్నాలు కొనసాగిస్తుంది. చివరికి అరవింద్ శరత్‌చంద్రారెడ్డిపైనే ఆశలు పెట్టుకుంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో చేరే వరకు ఉండి, అటు తర్వాత వేగవంతం చేయాలని చూస్తున్నారు. రేపు చంద్రబాబునాయుడు సమక్షంలో విపిఆర్ టిడిపిలో చేరుతున్నారు. అటు తరువాత ఎంపి అభ్యర్థిని ప్రకటించే అవకాశాలున్నాయి. ఎంపిగా గెలవడానికి వేమిరెడ్డి భారీ మొత్తంలో ఖర్చుపెట్టడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీంతో ఇక్కడ నుంచి పోటీచేసే అభ్యర్థులు ఆదే స్థాయిలో ఖర్చు చేయాల్సి ఉంటుంది. అధికారపార్టీ, మళ్లీ విజయం సాధిస్తుందని తెలిస్తే ఖర్చుపెట్టడానికి ముందుకొస్తారు. విజయం సాధిస్తుందా లేదా అనే అనుమానం ఉండడంతో అంత ఖర్చు అవసరమా అంటూ వెనక్కి వెళుతున్నారని తెలుస్తోంది. బయట వ్యక్తులు ఎవరు రాకపోతే జిల్లాలోని ఎవరో ఒకరు నాయకులను ఎంపి అభ్యర్థిగా రంగంలోకి దింపడం ఖాయంగా కనిపిస్తోంది. ..ఉదయగిరి టికెట్ విషయంలో అలక పూనిన బొల్లినేని రామారావు పోటీచేస్తానని ప్రకటించారు. ఇక్కడ సమస్య వస్తే వేమిరెడ్డికి ఇబ్బందులు వస్తాయని భావించి ఆయనను సర్దుబాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. తనకు టికెట్ ఇవ్వకపోతే పోటీచేస్తానని చెపుతుండడం టిడిపి నేతలను కొంత ఆందోళనకు గురిచేస్తుంది.

'వేమిరెడ్డి'కి మద్దతు వెల్లువ..!

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజయం కోసం భారీ కసరత్తు చేస్తున్నారు. వైసిపినేతలను తనవైపు తిప్పుకుంటున్నారు. గురువారం కందుకూరు ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి టిడిపిలోకి రావాలని కోరినట్లు తెలిసింది. ఇప్పటికే వైసిపి నేతలతో ఇబ్బందులు పడడం, టికెట్ తనకు ఇవ్వకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఆయనను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలిసి మద్దతు కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి నట్లు తెలిసింది. ఇప్పుడే పార్టీలో చేరాలా , సమయంలో తీసుకోవాలనే విషయం ఆలోచనలో పడినట్లు తెలిసింది. జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆయనకు మద్దతు పలుకుతున్నారు. జనసేన రాజీనామా చేసిన కె.వినోద్‌రెడ్డి ఆయనకు మద్దతు తెలిపారు. గూడూరుకు చెందిన ప్రముఖ వైఎస్‌ఆర్‌పి నేత కనుమూరు హరిచంద్రారెడ్డి ఆయనను కలిశారు. ఆయన టిడిపిలో చేరనున్నారు. కార్పోరేటర్లు, వైసిపి, టిడిపి నేతలు ఆయనకు మద్దతు తెలుపుతున్నారు.



చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న పి.నారాయణ, అబ్దుల్ అజీజ్



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - నెల్లూరు :ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన నోడల్ అధికారులు పూర్తి స్థాయిలో ఎన్నికల విధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఎం .హరి నారాయణన్ సూచించారు .గురువారం తిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధి కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ నోడల్ అధికారులు చేయాల్సిన పనులకు సంబంధించి చెక్ లిస్టు తయారు చేసుకుని ఆ ప్రకారం పని చేయాలన్నారు. ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సోమవారం నుంచి నగరపాలక సంస్థ కార్యాలయంలో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని,అందుకు అనుగుణంగా ప్రతి నోడల్ అధికారికి సంబంధించి. 3 షిఫ్టుల్లో సిబ్బంది నియమించు కోవాలన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు సంబంధించిన సమాచారం, సమస్యలు కంట్రోల్ రూమ్ కు తెలియజేస్తారని సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్. లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, సుస్మిత రెడ్డి, కన్నమ నాయుడు ,పద్మావతి, సురేష్ తిరు పతయ్య, పలువురు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి టీం అధికారులు, సిబ్బం దితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలు అర్థం చేసుకొని ఎన్నికల విధుల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని సూచిం చారు. డీఈఓ టీం ,నోడల్ అధికారులతో సంప్రది స్తూ ఎన్నికల సంఘానికి పంపాల్సిన నివేదికలు సేకరించి నిర్ణీత సమయంలో ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి కార్యాలయానికి పంపించడంలో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, కలెక్టరేట్ ఏవో శ్వర్ ఎలక్షన్ తాసిల్దార్, సుబ్రహ్మణ్యం, పలువురు తాసిల్దార్లు, డిటిలు సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పోర్టు కంటైనర్ టెర్మినల్ తరలింపు సరికాదు

నేడు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్‌ను అదాని యాజమాన్యం తమిళనాడు రాష్ట్రానికి తరలించే ఆలోచన విరమిం చుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాల నాయకులు సంయుక్తంగా పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఈ నిరసన ప్రదర్శన నగరంలోని గాంధీబొమ్మ సెంటర్, స్వతంత్ర పార్కు ప్రాంతాల నుంచి ప్రారంభించి ఆర్‌టిసి బస్టాండ్ వరకు సాగు తుందన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. నగర, రూరల్ నియోజకవర్గాల నుంచి, పోర్టులో పనిచేస్తున్న కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నిరసన ప్రదర్శనను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.

కూలిరేట్లు పెంచాలని కోరుతూ

'ఐఎంఎల్' డిపో ఎదుట కార్మికుల ఆందోళన



నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు

దేవరపాళెం ప్రాంతంలోని ఐఎంఎల్ డిపో ఎదుట కార్మికులు తమకు ఎగుమతి కూలి రేట్లు పెంపుదల చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికీ యూనిఫామ్ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు అర్ధనగ్న రీతిలో ధర్నా చేపట్టారు. గురువారం ఐఎంఎల్ డిపో ఎదుట కార్మికులు చేపట్టిన ఈ నిరసనలో సిపిఎం రూరల్ మండల కమిటీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సిఐటియు కార్యదర్శి ఆల్లాడి గోపాల్ మాట్లాడుతూ కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించేందుకు బోర్డు ఆమోదించినా నేటి వరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్‌తో చర్చలు నిర్వహించి కార్మికులకు కూలీ రేట్లు పెంపు దల చేసేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. గతంలో కార్మికులతో కుదుర్చుకున్న కూలీ రేట్ల సమయం ముగిసి మూడు నెలలు అయి నా కూలీ రేట్ల పెంపుదలపై ఎటువంటి ఆలోచనలు చేయక పోవడం దారుణ మన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని ఐఎంఎల్ డిపో ఎండిని కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్‌తో చర్చలు నిర్వ హించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నాయకులకు డిపో ఎండి హామీ ఇచ్చారు. కార్మికులకు గ్రూప్ ఇన్సూ రెన్స్ సౌకర్యం కల్పించేందుకు బోర్డు నుంచి అనుమతులు వచ్చాయని, అతి త్వరలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఐఎంఎల్ డిపో నాయకులు భాస్కర్, గడ్డం కోటేశ్వరరావు,మనోజ్ కుమార్, శివకుమార్ సాంబయ్య, యగ్గోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వి.పి.ఆర్‌ని కలిసిన చిన్నారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆత్మకూరు టీడీపీ ముఖ్య నాయకులు చీర్ల చిన్నారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఆయన ఇంటికి చేరుకున్న చిన్నారెడ్డి, తన అనుచరులతో కలిసి షిర్డీ సాయిబాబా హారతి వస్త్రాలతో సత్కరించారు. అనంతరం చిన్నారెడ్డి.. వి.పి.ఆర్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ఆయన విపిఆర్‌ను కలవడంతో రాజకీయం ఉన్నట్లు తెలుస్తోంది. ఆత్మకూరు టిడిపి టికెట్ విషయంలో ఆనం రామనారాయణరెడ్డి మౌనంగా ఉండడంతో ఆ స్థానం నుంచి తనకు అవకాశం కల్పించాలని ఇప్పటికే చంద్రబాబునాయుడు కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. వేమిరెడ్డి టిడిపిలోకి వస్తుండడంతో ఆయన ఆశ్వరాదం కోసం వచ్చినట్లు తెలుస్తోంది.



విపిఆర్‌ను సన్మానిస్తున్న చిన్నారెడ్డి



రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న అధికారులు,నాయకులు

రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : ఇళ్ల స్థలాలు లేనివారికి ప్రభుత్వం కేటాయించిన స్థలాలకు ఇటీవల ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసిందనితా రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసినట్లు తహశీల్దార్ శ్రీచరణ్ చెప్పారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యలయంలో రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలో వివిధ గ్రా మాల నుంచి వచ్చిన లబ్ధి దారులకు 650 రిజిస్ట్రేషన్ పత్రాలను అంద జేశారు.మిగిలిన వారికి త్వరలోనే రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేసి వారికి ఇవ్వడం జరుగుతుందని తహశీల్దార్ చెప్పారు. ఎంపిడిఓ యు.శేషుబాబు, డిప్యూటి తహశీల్దార్ టి.ప్రసాద్,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,వైసిపి నాయకులు మేకనబోయిన శ్రీనివాసులు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు,గొర్రెపాటి చెంచురామయ్య,వెన్నపూస కొండారెడ్డి, మలిరెడ్డి నరసింహరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని అన్నేబోయినపల్లి మన్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలి స్తునట్లు కందుకూరు ఎస్ఇబి ఎస్ఐ దీప్తికి వచ్చిన సమాచారం మేరకు గురు వారం తెల్లవారు జామున మన్నేరులో వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను, ముగ్గురు డ్రైవర్లను ఎస్ఐ తన సిబ్బ ందితో కలిసి



అదుపులోకి తీసుకున్నారు. లింగసముద్రం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో జమా చారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాజీబాబు చెప్పారు.

దుకాణాలకు వేలం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహసామికి 5 దుకాణాల బహిరంగ వేలం పాటలు ద్వారా రూ.92,60,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ డిప్యూటీ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు. మాలకొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలోని కళ్యాణ మండ పంలో గురువారం కందుకూరు గ్రూప్ ప్రథమశ్రేణి కార్యనిర్వాహణాధికారి వి.వి.ఎల్ రవీంద్రనాద్ పర్యవేక్షణలో గురువారం దుకాణాలకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఐదు దుకాణాలకు రూ. త15,56,000 అదనంగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వేలంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

ప్రజాశక్తి-కందుకూరు : 2023-24 సంవత్సరానికి గాను సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన పరీక్షల్లో 124 మంది కందుకూరులోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారని విద్యా సంస్థల ఛైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు తెలిపారు. 27మంది గోల్డ్ మెడల్స్ సాధించారు. అనంతరం విద్యార్థులను అభినందించి మెడల్స్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు ,డైరెక్టర్స్ బాల బాల భాస్కరరావు బి నరేంద్రబాబు,పాఠశాల డీన్ .రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున,నజీర్, సునీత, ఉపాధ్యాయులు ఉన్నారు.

'యండ్రవల్లి' సేవలు ప్రశంసనీయం

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



ప్రజాశక్తి-నెల్లూరు : రికార్డు అసిస్టెంట్‌గా 1987లో ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పదోన్నతులు పొందుతూ ప్రస్తుతం జడ్‌పి కార్యాలయంలో జూనియర్ సహాయకునిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన యండ్రవల్లి శ్రీనివాసుల సేవలు ప్రశంసనీయమని జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం జడ్‌పి కార్యాలయంలో నిర్వహించిన జడ్‌పి జూనియర్ సహాయకుడు యండ్రపల్లి శ్రీనివాసులు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ వరికుంటపాడు మండలం కాకొల్లు వారి పల్లి జడ్‌పి హైస్కూల్‌లో రికార్డు అసిస్టెంట్ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు ఎంతో బాధ్య తాయుతంగా విధులు నిర్వహిం చారన్నారు. అనంతరం శాఖా పరమైన బదిలీలల్లో భాగంగా రేబాల గాంధీ జనసంఘం, కనుపూరు సంఘం, జెడ్‌పి కార్యాలయంలో , కనుపూరు జడ్‌పి హైస్కూల్‌లో జూనియర్ సహాయకులుగా, 2022లో చోటు చేసుకున్న సాధారణ బదిలీల్లో జడ్‌పి కార్యాలయంలోని బి విభాగంలో ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిం చారన్నారు. ఈ సమయంలో జడ్‌పి విభాగం విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి కావాల్సిన కార్యాలయ సమాచారం, అధికారుల అనుమతితో ఇవ్వడం, సిబ్బంది నుంచి ప్రభుత్వానికి అందించాల్సిన సమాచారం నిర్ణీత సమయంలో సిబ్బంది నుంచి సేకరించి పంపడంలో వారి విధులను ఎంతో చాకచక్యంతో పనిచేశారన్నారు. ఉద్యోగ విరమణ తదుపరి ఆయన శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజా పరిషత్ సిఇఒ జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సిఇఒ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, యండ్రపల్లి శ్రీనివాసులు ఉన్నారు.

మహీధర్‌రెడ్డితో 'వేమిరెడ్డి' భేటి

అంతు చిక్కని మంతనాలు - కందుకూరు రాజకీయాల్లో చర్చనీయాంశం

ప్రజాశక్తి-కందుకూరు

టిడిపి నెల్లూరు లోకసభ అభ్యర్థిగా భావిస్తున్న రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురువారం సాయంత్రం ఎంఎల్ఎ మానుగుట మహీధర్ రెడ్డిని కందుకూరు మండలం మాచవరంలో కలిశారు. మహీధర్ రెడ్డి స్వగ్రామం మాచవరం. కందుకూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదమను నియమించిన సంగతి తెలిసిందే. మహీధర్ రెడ్డిని కందుకూరులోని ఆయన కార్యాలయంలో బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం మధ్యాహ్నం కలిశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి బుర్రా మధుసూదన్ యాదవ్ కు మహీధర్ రెడ్డి సలహాలు, సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో మహీధర్‌రెడ్డిని వేమిరెడ్డి కలవడం, గంటకు పైగా మాట్లాడడం ఉత్కరతకు తెరతీసింది. వేమిరెడ్డికి మహీధర్‌రెడ్డి సన్నిహితుడు. వైసిపి నెల్లూరులోక్ సభ అభ్యర్థిగా వేమిరెడ్డి పోటీ చేస్తాడని ప్రచారం సాగిన సమయంలో పలుమార్లు మహీధర్ రెడ్డితో వేమిరెడ్డి మాట్లాడారు. తాను నెల్లూరు లోకసభ నుంచి, మహీధర్ రెడ్డి కందుకూరు శాసన సభ నుంచి వైసిపి అభ్యర్థులుగా పోటీ చేస్తామని వేమిరెడ్డి గతంలో ప్రకటించారు. ఇంతలో రాజకీ యాలు తారుమారయ్యాయి. వైసిపికి వేమిరెడ్డి రాజీనామా చేశారు. టిడిపిలో చేరేందుకు మంతనాలు సాగుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో వేమిరెడ్డి తెలుగు తీర్థం పుచ్చుకోనున్నారు. మరో వైపు మహీధర్‌రెడ్డికి వైసిపి అసెంబ్లీ అభ్యర్థిత్వం లభించలేదు. ఈ నేపథ్యంలో మహీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరుతు న్నారని పెద్ద ఎత్తున ప్రచారం సాగినప్పటికీ ఆయన వైసిపిలోనే కొనసా గుతున్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ కలిసి ఉనప్పుడు ఎన్నికల ప్రచారానికి సలహాలు, సూచనలు చేశారు. ఇంతలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాను గుంట మహీధర్ రెడ్డి మధ్యలో ఏమి చర్చలు జరిగాయి. అనేది ప్రశ్నగా మిగిలింది.



ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి


'బుర్రా' ఎన్నికల ప్రచారానికి మహీధర్‌రెడ్డి సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితుడైన బుర్రా మధు సూదన్ యాదవ్‌కు ఎంఎల్శ్రీ మహిధర్ రెడ్డి సూచనలు, సలహలు చేసినట్లు తెలుస్తోంది. గురువారం మధ్యాహ్నం మహీధర్ రెడ్డి కందుకూరు పట్టణంలోని తన కార్యాలయానికి బుర్రా మధుసూదన యాదవ్‌ను ఆహ్వానించారు. నియోజకవర్గానికి ఈశాన్యం మూలలో ఉన్న ఉలవపాడు మండలం, కరేడు నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని బుర్రాకు మహీధర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మంచి రోజు అని, కరేడు నుంచి ప్రచారం ప్రారంభించాలని కూడా మహీధర్ రెడ్డి సలహా ఇచ్చాడు. బుధవారం రాత్రి మధుసూదన్ యాదవ్ మాచవరం వెళ్లి మహీధర్ రెడ్డిని కలిశారు. గురువారం ఉదయం 10 గంటలకు కందుకూరు పట్టణంలోని అంకమ్మ ఆలయానికి వెళ్లిన బుర్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుర్రా అలయం వద్ద వుండగానే తన కార్యాలయానికి రావాలని ఆహ్వానం వచ్చింది. బుర్ర మధుసూదన్ యాదవ్ అంకమ్మ ఆలయానికి వచ్చిన సమయంలో వైసిపి ముఖ్య లు, కార్యకర్తల నుంచి ఆయనకు స్వాగతం లభించింది. మైనార్టీలతోపాటు యాదవ సంఘం నాయకులు స్వాగతం పలికారు.



టిడిపి నేత 'డబ్బు కొట్టు' హడావుడి

బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు పట్టణంలో అడుగుపెట్టిన తొలి రోజు టిడిపి నాయకుడు ,యాదవ సామాజిక వర్గానికి చెందిన డబ్బు కొట్టు మల్లికార్జున అనే వ్యక్తి అంకమ్మ ఆలయంలో బుర్రా మధుసూదన్ యాదవ్ వెంట హడావిడి చేస్తూ కనిపించాడు.



వెంకటేశ్వర్లును సత్కరిస్తున్న నాయకులు

ఎపి ఎన్‌జిఒస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర కమిటీలో జిల్లాకు స్థానం లభించిందని, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన బండారుపల్లి వెంకటేశ్వర్లకు అవకా శం కల్పించారని జిల్లా నాయకులు ఎం. పెంచలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటి వరకు ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు ఉద్యోగ ,పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో విజయ వాడలో సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్ర మానికి జిల్లా ఎన్‌జిఓ సంఘం నాయకులు హాజరై తమ నాయకుడిని ఘనంగా సన్మానించి పదవీ విరమణ సందర్భంగా జిల్లా పక్షాన హదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎపి ఎన్‌జిఓ సంఘంలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న కెవి శివారెడ్డిని అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషో త్తంలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ క్రమంలో గత 14 సంవత్సరాలుగా రాష్ట్ర కమిటీలో స్థానం లేని జిల్లాకు అవకాశం కల్పించి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి బండారుపల్లి. వెంకటేశ్వర్లు ఎన్నిక చేశారు. నూతనంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌జిఓలకు వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి తన శక్తి మేరకు కృషి చేస్తామన్నారు.

ఆటో బోల్తా - ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-గుడ్లూరు :ఊహించని విధంగా అడవి పందులు ఒక్కసారిగా రోడ్డుకి అడ్డంగా రావడంతో గుడ్లూరు మండలం పొట్లూరు నుంచి తెట్టుకి ప్రయాణికులతో వెళుతున్న ఆటో పందులను ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడింది. గురువారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్రంగా గాయపడిన పొట్లూరుకు చెందిన వర్మ, నాగరాజు లను మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పొట్లూరు తెట్టు మధ్య ఉన్న అడవిలో అడవి పందులు తరచుగా రోడ్డుకి అడ్డంగా పరిగెత్తుతున్నాయి. దీంతో ప్రమాదాలు పొంచి ఉండడంతో వాహనాలు జాగ్రత్తగా పోవాలని పోలీసులు తెలియజేస్తున్నారు.



'ఇంటూరి' సతీమణి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 9వ వార్డు రెవెన్యూ కాలనీలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకురాలు కె కుసుమకుమారి , మహిళా కమిటీ సభ్యులు హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని, చంద్రబాబు నాయుడుకి, ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతు పలకాలని స్థానికులను కోరారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్క దాని గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ మహిళా కమిటీ నాయకులు ఉన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పొలిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రఘురాం గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భముగా విద్యార్థులు తయారు చేసిన పలు పరికరాలను పరిశీలించి వాటిపై యోగాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరికరాలు తయారు చేయుటకు సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. స్కూల్ పరిసరాలను పరిశీలించారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య మెరుగ్గా ఉందన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు చాలా జాగ్రత్తలు తీసుకుంటు న్నారన్నారు. 2024 మార్చిలో జరుగు పబ్లిక్ పరీక్షల్లో పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులకు కృషి చేయాలన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్, దాతలు మంచి ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. ఐదు గంటలకు మండల విద్యాశాఖ అధికారి2 ధనలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యాశాఖాధికారి

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-సంగం

మండలంలోని సిలాయపాళెంలో సీతారాముల వారి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆలయ నిర్మాణాలకు అభివృద్ధి నిధులను విడుదల చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాలు సాగుతుండడంతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్నాయని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సిలాయపాళెం గ్రామంలో దేవాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ నిధులతో రూ.50లక్షలతో గ్రామంలో నిర్మించనున్న శ్రీ సీతారాముల వారి దేవస్థానం పునః నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మేకపాటికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటిచే ప్రత్యేక పూజలు చేయించిన అర్చకులు వేదాశీర్వాదం అందచేశారు. అనంతరం ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సోమేశ్వరాలయం జీర్ణోద్ధరణ పనుల కోసం తమ సొంత నిధులు రూ.50లక్షలు అందచేశామని, ఆలయ గాలిగోపురం నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కోట్లాది రూపాయలతో నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఆలయ పునః నిర్మాణ పనుల కోసం తమ దృష్టికి తీసుకురావడంతో మ్యాచింగ్ గ్రాంట్ కింద దేవాదాయశాఖ సీజీఎఫ్ నిధులను మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. దీంతో మొత్తం రూ. 50లక్షల నిధులతో ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రధాన పుణ్యక్షేత్రాల జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసి అటు ఆధ్యాత్మిక, ఇటు పర్యాటకానికి ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.


పూజ చేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి



జారి పడిన 'కలికి' విగ్రహం..

ప్రజాశక్తి-కావలి

కావలి నడిబొడ్డులో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లోని కీర్తిశేషులు మాజీ దేవాదాయ శాఖ మంత్రి కలికి యానాదిరెడ్డి కాంశ్య విగ్రహం కింది భాగాన బిగించి ఉన్న బోల్టులు తుప్పు పట్టి బుధవారం అర్ధరాత్రి విగ్రహం పక్కగా ఓ లోడ్ లారీ టర్నింగ్ తీసుకుంటున్న సమయంలో జారి పడింది. తెల్లవారేసరికి విగ్రహం పడి ఉండడాన్ని చూసిన ప్రజలు ఇదేమైనా ఎన్నికల సందర్భంగా రాజకీయపార్టీ నాయకుల విద్రోహ చర్యగా అనుకున్నారు. ఈ విగ్రహం విషయం వాట్సాఅప్, సోషల్ మీడియాలో ట్రోల్ అయింది. ఈ లోగా హైదరాబాద్ వెళ్లి వస్తున్న కావలి ఎం.ఎల్ఎ.రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని విగ్రహం పడి ఉన్న స్థితిని పరిశీలించారు.ఇంతలో కలికి యానాదిరెడ్డి విగ్రహ ట్రస్ట్ బాధ్యులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి వచ్చి, విగ్రహాన్ని క్రేన్‌తో జాగ్రత్తగా తీయించి, సమీపాన ఉన్న ఏరియా ఆసుపత్రి ఆవరణలో జాగ్రత్తగా భద్ర పరిచారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ విగ్రహం కింద పడడం కాకతాళియంగానే జరిగి ఉండవచ్చన్నారు. దర్యాప్తు చేయించాలని ఒకటో పట్టణ సిఐ. రాజేష్ కు ఆదేశాలిచ్చారు.సి.సి.టి.వి. పుటేజ్ పరిశీలించిన పోలీసులు అర్ధరాత్రి పక్కగా లోడ్ లారీ వెళ్లేటప్పుడే విగ్రహం జారి పడే దశ్యాన్ని రికార్డు చేశారు.పరిశీలించిన టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణా రెడ్డి:: కింద పడిన కలికి యానాదిరెడ్డి విగ్రహాన్ని టీడీపీ నాయకులతో కలిసివచ్చి ఏరియా ఆసుపత్రిలో జాగ్రత్త చేసి ఉన్న విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ఎన్నికల హడావుడిలో పడింది కలికి యానాదిరెడ్డి విగ్రహం కాబట్టి సరిపోయింది. అదేయే వైఎస్ఆర్, ఎన్‌టిఆర్. విగ్రహాలు పడి ఉంటే ఏమి జరిగి ఉండేదోనని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు

టిడిపి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కలిగిరి

స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో బొల్లినేని వెంకట రామారావు ఉదయగిరి నియోజకవర్గం కోసం తెలుగుదేశం పార్టీ కోసం సర్వం ధారపోశానని కన్నీరు మున్నీరయ్యారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఉదయగిరి నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకొచ్చానని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా నాకు టికెట్ రానందుకు బాధ లేదని ఇన్‌ఛార్జిగా ఉన్న నాకు తెలియజేయకుండా వేరే వ్యక్తికి టికెట్ కేటాయించడం సరికాదని ఆవేదనను వ్యక్తం చేశారు. 14 సంవత్సరాలు గా ఉదయగిరి నియోజకవర్గంలో మచ్చలేని నాయకుడిగా పని చేశానన్నారు. పార్టీ అధిష్టానం మరో వ్యక్తికి టికెట్ కేటాయించినప్పటికీ తనపై మీరు చూపిస్తున్న అభిమానం వెలకట్టలేనిదన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థిగా ఖచ్చితంగా పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. త్వరలోనే చంద్రబాబు నాయుడుని కలవడం జరుగుతుందని తదుపరి కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని తెలియజేసారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చంచెల బాబు యాదవ్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, ఎనిమిది మండలాల మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లు, టిడిపి మండల కన్వీనర్ బుజ్జం కృష్ణారెడ్డి, కాకు మహేష్, రావుల కొలు సర్పంచ్ వెంగప్ప నాయుడు, స్వర్ణ కొండయ్య, స్వర్ణ విజన్య, బోగ్గవరుపు వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి రహిత గ్రామాలు 36

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలోని పలు ప్రాంతాలను గురువారం ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్ఒ జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలి గతంలో టీబీ సోకి ప్రస్తుతం నయమైన వారితో ప్రత్యేకంగా పలు విషయాలపై చర్చించారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ఐఎన్ఎ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్రెడ్డి, ఎస్‌పిఎం హెచ్‌పిడి ఎన్. గోవిందుతో కలిసి వారితో ప్రత్యేకంగా చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో 36 గ్రామాలను టీబీ పూర్తిగా నయమైన గ్రామాలుగా గుర్తించడం జరిగిందన్నారు.


మాట్లాడుతున్న అధికారులు

ఇప్పటికే ఆ గ్రామాలను ఒకటికి రెండు పర్యా యాలు నిశితంగా పరిశీలించడమే కాకుండా ప్రత్యేకంగా గతంలో టీబీ ప్రబలి ప్రస్తుతం పూర్తిగా నయమైన వారితో చర్చించడం జరిగిందన్నారు. జిల్లాలో గతంతో పోలిస్తే క్షయ వ్యాధి రేటు క్రమంగా తగ్గుముఖం పట్టిందన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకుని, క్రమం తప్పకుండా ఈ వ్యాధి ప్రబలిన వారికి ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా ఈ వ్యాధి నయమయ్యేందుకు అవకాశం ఉందన్నారు. మండలంలో పోతిరెడ్డిపాలెం, లేగుంటపాడు, మోడేగుంట గ్రామాలను క్షయ వ్యాధి లేని గ్రామాలుగా గుర్తించామన్నారు. ఈ సందర్భంగా అధికారులు గతంలో ఈ వ్యాధి ప్రబలి ప్రస్తుతం పూర్తిగా నయమై ఇంటి దగ్గర ఉన్న వారి ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ముఖ్యంగా ఈ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వంతో పాటు దాతల సహకారంతో బలవర్ధకమైన పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిసిఎం. సత్యనారాయణ, విజయ్‌కుమార్, పి శాలిని, ఎఎన్ఎం లు కామాక్షి, సురేఖ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పటిష్టంగా చేయాలి

ప్రజాశక్తి-కావలి

త్వరలో జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్, ఆర్‌డిఒ శీనా నాయక్ కు సూచించారు. గురువారం కావలి నియోజక వర్గానికి సంబంధించి ఈవిఎంలను భద్రపరచడం వాటిని ర్యాండమైజేషన్, కమిషనింగ్, డిస్ట్రిబ్యూషన్ ,శిక్షణ కార్యక్రమాల కోసం విశ్వోదయ ఇంజినీరింగ్ కళాశాలలో కలెక్టర్ పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈవిఎంల భద్రత ,స్ట్రాంగ్ రూముల కోసం శిక్షణ తరగతుల కోసం ఎంపిక చేసుకోవాలన్నారు.పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ , ఎన్నికల విధుల కోసం వచ్చే సిబ్బందికి భోజనం కోసం అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేసుకోవాల న్నారు.కావలి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం ఆర్‌డిఒ కార్యాలయాన్ని సందర్శించారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, అభ్యర్థులు వేచి ఉండేలా అనువుగా ఉండే విధంగా చూసుకోవాల న్నారు.అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లా ఎన్నికల అధికారిగా ప్రతి నియోజకవర్గంలో ఈవిఎంల భద్రత కోసం స్ట్రాంగ్ రూముల, ట్రైనింగ్, నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్ నికి అనువుగా ఉన్న ప్రదేశాలను తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత చేయవలసిన పనులను కూడా ఆర్‌డిఒతో చర్చించారు. ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకో వాలని ఆర్‌డిఒకు సూచించామన్నారు. ఈ పర్యటనలో తహశీల్దార్ నగేష్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


ఆర్‌డిఒతో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి: స్థానిక దళితవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి 2 తోట శ్రీనివాసులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ విద్యార్థిని విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలు నైపుణ్యాలు పరిశీలించి తరగతి నుంచి విద్యార్థిని విద్యార్థులలో అభ్యసన స్థాయి మిన్నగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మనబడి నాడు-నేడు పనులను పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి విద్యార్థుల నుప్రశ్నించగా బాగుందని చెప్పారు. దీంతో నిర్వాహకులను అభినందిం చారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తు రిటైర్డ్ అయినా సయ్యద్ హుసేని కలీంను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు షేక్ షబ్బీర్, రామకృష్ణ పాల్గొన్నారు.


సన్మానం చేస్తున్న సహోపాధ్యాయులు

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉద్యోగ విరమణ పొందిన సయ్యద్.తాహిర్ అలీ హుస్సేని కలీంకు పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ దళితవాడం ప్రాథమిక పాఠశాల లో సహోపాధ్యాయునిగా పనిచేయు చున్న సయ్యద్. తాహీర్ అలీ హుస్సేని 33సంవత్సరాల సర్వీస్ దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా సహచర పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఆయన పరిచయ అనుయాయులు మండల విద్యాశాఖాది కారులు షేక్. మస్తాన్‌వలి, టి.శ్రీనివాసులు, మండల మాజీ విద్యా శాఖాదికారులు జి.ఓబులరెడ్డి, సి. మోహన్ రావు, ఎన్ నారాయణ రావు షేక్ అల్లాభక్షు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1962లో స్థానిక ఉపాధ్యాయ కుటుంబం లో పుట్టి 1990లో ఉద్యోగంలో చేరిన కలీం ఉపాధ్యాయునిగా అందరికి సుపరచితులు. 33సంవత్సరాలు సుధీర్ఘ ఉపాధ్యాయ వత్తిలో ఒకే మండలంలో పనిచేసిన ఘన చరిత్ర ఆయన స్వంతం ఒక విద్యా పరమైన విద్యార్థులు, ఉపాధ్యాయులే కాకుండా అన్నీ రంగాల వారికి అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించడం ఆయన ప్రత్యేకతతో పాటు కుటుంబానికి కేటాయించే సమయం కన్నా సమాజానికి ఎక్కువ సమయం కేటాయించే ఇలాంటి ఉన్నత మనసు కలిగిన వారు. అందరికి ఆదర్శవంతులుగా ఉండేవారన్నారు. ఉదయగిరి చుట్టుపక్కల పని చేసిన పాఠశాలల విద్యార్థులు బాల్య దశ నుండి పెద్దవారుఅయ్యేంతవరకు కూడా గుర్తుంచుకొని వారిని అరుదైన మా గురువు మా కలీం అని కొనియాడుతుంటారన్నారు. 10 తరగతి ఇంటర్ మీడియట్ దవపత్రాలు పోగొట్టుకున్న ఎంతోమంది విద్యార్థులకు నేనున్నానని తన సొంత ఖర్చులతో వారు మరలా ధ్రువ పత్రాలు అందుకునేటట్లు సహకారం అందించి వారి ఉన్నత చదువులకు బాటలు వేసిన ఉన్నత మనస్కులు. అందరి వాడుగా ఎంతోమంది మన్ననలు పొంది ఉన్నత విలువలు కలిగి ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా వారి ఆత్మీయ మిత్రులు సోదరఉపాధ్యాయులు షేక్. నాయబ్, షేక్. హుస్సేన్ బాషా, పి ఎండి. రఫి ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించామన్నారు.


ఆర్‌డిఒ శీనా నాయక్‌తో మాట్లాడుతున్న నాయకులు

సాగుదారునికి పాస్‌బుక్ ఇవ్వాలి

ప్రజాశక్తి కావలి-రూరల్:

గట్టుపల్లి గ్రామానికి చెందిన రైతుకి వన్ బి అడంగల్ ఇవ్వాకుండ జలదంకి రెవెన్యూ అదికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సాగుదారునికి వెంటనే వన్ బి అడంగల్ ఇవ్వాలని కోరుతూ గురువారం కావలి ఆర్‌డిఒ శీనా నాయక్‌ను కలసి విన్నవించారు సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి దామా అంకయ్య. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ గట్టుపల్లి గ్రామనికి చెందిన దమ్ము వెంకమ్మ, 50 సంవత్సరాల నుంచి పొలాన్ని సాగు చేసుకుంటుందన్నారు. వన్ బి ఆడంగల్ కు సాదా బైనామా కోసం అప్లై చేసుకోగా సబ్ రిజిస్ట్రేర్ కార్యాలయం మార్కెట్ వ్యాల్యూ వేసి తహశీల్దారు కార్యాలయం కి పంపారని తెలిపారు. వన్ బి అడంగల్ ఇవ్వకుండా సంవత్సరం నుంచి రెవెన్యూ అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారన్నారు.

విఆర్ఒ ఎల్లంటి శివప్రసాద్ రేపు మాపు అని కుదరంటం లేదని అడిగితే ఇష్టమైతే చేస్తా లేకపోతే లేదని సమాధానం చెబుతున్నారన్నారు.కొనుగోలు చేసిన పొలానికి తిప్పలు తప్పడం లేదన్నారు. బడా నాయకుల పనులు శరవేగంగా చేస్తున్నారని కానీ సామన్య రైతులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తహశీల్దార్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తప్పు దోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్లక్ష్యానికి ప్రధాన కారుకులపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే వన్ బి అడంగల్ పట్టాదారు పాస్ బుక్ మంజురు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము బాబు, తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మృతుని కుటుంబానికి 'కాకర్ల' సాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

పట్టణంలోని దిలావర్ బాయ్ వీధికి చెందిన షేక్ రఫీ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తు అనారోగ్యంతో మతి చెందారు. గురువారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ దృష్టికి స్థానిక తెలుగుదేశం నాయకులు తీసుకెళ్లగా స్పందించిన ఆయన ఆటో డ్రైవర్ కుటుంబానికి తక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మతుని కుటుంబ సభ్యులు కాకర్ల సురేష్ కు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్దార్ లాడెన్ మహబూబ్ బాషా, పులి సందాని, ఉప్పుటూరి పెద్ద వెంకటయ్య, అనిల్, ట్రస్ట్ సభ్యులు జల్సా యాదవ్, హరీష్ యాదవ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

పాత పెన్షన్‌ను కొనసాగించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు పెన్షనర్లు గురువారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగుల పెన్షనర్ల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాటను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానన్నారు. వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. వెంటనే 12వ పిఆర్‌సిలో మధ్యంతర భతి 30 శాతం వెంటనే చెల్లించాలని, 11వ పిఆర్‌సి బకాయిలు విడుదల చేసి పెండింగ్‌లోని రెండు కొత్త డిఎలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస రాజు, ఖాదర్ బాషా, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల శాఖ అధ్యక్షులు ఓబులేసు, మాధవ రాజు, బాలకృష్ణ, నాలుగు మండలాల ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

2న జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండల కేంద్రమైన వరికుంటపాడు లో మార్చి రెండవ తేదీన జనసేన ఆత్మీయ సమావేశం జరగనున్నట్లు జనసేన మండల కన్వీనర్ పఠాన్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు, పార్టీ మద్దతుదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవిఎంలపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈవిఎం డెమానిస్ట్రేషన్ ప్రత్యేకాధికారి ఎంఇఒ అంకయ్య తెలిపారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటర్ రానున్న ఎన్నికలకు సంబంధించి ఈవిఎం మిషన్ ద్వారా ఓటు ఎలా వేయాలో పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవా లన్నారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లకు ఈవిఎంల ద్వారా ఓటు ఎలా వేయాలో ప్రయోగాత్మకంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ ఎంఇఒటి. వెంకటరత్నం, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ రవిశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కావలిలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి


నెల్లూరు పట్టణ వాసులు సంయుక్త సేవా సంస్థ సభ్యులైన కె.శ్రీనివాసరావు - ఎన్ సి లలిత దంపతుల కుమారుడు జై సాయి రాం భావన్ జ్ఞాపకార్థంగా గురు వారం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా కావలి పట్టణం, పెంకుల ఫ్యాక్టరీ చెరువు కట్ట గిరిజ నులకు అన్నదానం చేశారు. సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కె.శ్రీనివాసరావు - లలిత దంపతులకు వారి కుమారుడు దూరమై కొన్ని సంవత్సరాలు గడిచినా కూడా నేటికీ ప్రతి నెలా 29 వ తేదీన పేదలకు ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారని తెలిపారు.ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది ముందుకు వచ్చి మీ చుట్టుపక్కల ఉన్న పేదలకు సేవలందించాలని కోరారు.


పరిశీలిస్తున్న ఎస్ఐ

ప్రాథమికోన్నత పాఠశాలలో చోరీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో పాఠశాల తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి చోరీకి పాల్పడిన ఘటన మండలంలోని గువ్వాడి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామ సమీపంలోని పాఠశాలకు ఉపాధ్యాయులు రోజులాగే బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని తాళాలు వేసుకొని వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో పాఠశాల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి 8 ఫ్యాన్లు, చిక్కి ప్యాకెట్లు, రాగి పిండి తీసుకెళ్లినట్లు గుర్తించిన పాఠశాల సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఎస్ఐ కె.తిరుపతయ్య తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మేజిస్ట్రేట్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్‌గా భారతి సిద్ధ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరు ఎస్‌సి, ఎస్‌టి, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందానన్నారు. అనంతరం ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టు స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ బాధ్యతలు చేపట్టడంతో కోర్టు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.


వినతిపత్రం సమర్పిస్తున్న డప్పు కళాకారులు

డప్పు కళాకారులకు సహకరించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోచాలా మంది డప్పు కళాకారులకు ఆధార్ కార్డులో వయస్సు తక్కువగా ఉండడంతో ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌కు అర్హులు కాలేకపో తున్నారని సిఐటియు మండల కార్యదర్శి షేక్ అన్వర్ బాషా అన్నారు. డప్పు కళాకారులు నిరక్షరాస్యులు కావడం వల్ల వారి వద్ద ఎలాంటి సర్టిఫికెట్లు లేకపోవడంతో ఆధార్ కార్డులో వయస్సు మార్చుకోలేక పోతున్నారన్నారు . వారికి బర్త్ సర్టిఫికెట్ ఇస్తే ఆధార్ సెంటర్‌లో వయస్సు మార్చుకోవడానికి వీలుగా ఉంటుందని, కళాకారులతో కలసి మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం మండల కార్యదర్శి పెనగలూరి సుందరయ్య, పెనగలూరి ప్రసాద్, దండు వెంకటేశ్వర్లు, మంగల వీరయ్య తదితర డప్పు కళాకారులు పాల్గొన్నారు.


కరపత్రాలు పంచుతున్న దృశ్యం

'గడప గడపకు జగనన్న'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


మండలంలోని అప్పారావు పాలెం సచివాలయం పరిధిలోని 11 క్లస్టర్స్‌లో గురువారం గడప గడపకు జగనన్న-విక్రమన్న సందేశం కరపత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, గృహ సారథులతో కలిసి ఆత్మకూరు జెడ్‌పిటిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్న లక్ష్మి రాబోయే ఎలక్షన్‌లో మన శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించు కోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సంక్షేమ పథకాలు అందాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విక్రమ్ అన్నను గెలిపించుకుంటే మన గ్రామం రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ హజరత్ నాయుడు, గృహ సారథులు మన్ జాన్ బాషా, కృష్ణవేణి, సావిత్రి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ లెవల్ ఏజెంట్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆరోగ్యశాఖ అధికారి

ఆరోగ్యకేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెల్లూరు జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాదర్ వలీ సందర్శించి మార్చి 3 వ తేదీన జరుగు ఫల్స్ పోలియో కార్యక్రమం గురించి సమీక్షించారు.ఫార్మా సిస్టని పిలిచి వ్యాక్సిన్ నిల్వ చేయు డీప్ ఫ్రీజర్‌లను తనిఖీ చేసి పోలియో కార్య క్రమం విజయవంతమయ్యేలా సిద్ధ పడాలని ఆదేశించారు.మండలంలో జరుగుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్య క్రమాల పురోగతిని స్థానిక వైద్యాధికారి నుండి తెలుసుకు న్నారు.కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



'కాకర్ల' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఉదయగిరి

అభయాంజనేయ స్వామిని దర్శించుకొని దీవెనలను నియోజక వర్గ టిడిపి అభ్యర్థి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ అందు కున్నారు. గురువారం దుత్తలూరు మండలం, నందిపాడు సెంటర్‌లోని అభయాంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త ఆలయ లాంచనాలతో సత్కరించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి అభ్యర్థిగా ప్రకటించడం సంతోషదాయకమని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



ఒక్కో సచివాలయ అభివృద్ధికి రూ.20 కోట్లు

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్రంలో ఒక్కొక్క సచివాలయానికి 20 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం వైసిపి కార్యాలయంలో గురువారం ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజక వర్గం బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామంలో కోట్ల రూపాయలతో షిప్పింగ్ హార్బర్‌ను నిర్మించారని తెలిపారు. ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, కీర్తన ,మేకల సుజాత, పి అనిత, సీనియర్ నాయకులు రమణయ్య ,అంకుల్ లయ్య ,మేకల శ్రీనివాసులు ,తోటపల్లి సాగర్, మద్ది బోయిన శేఖర్ యాదవ్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కావ్య కృష్ణారెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని పాతూరుకు చెందిన పలువురు వ్యక్తులు గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా కావ్యకృష్ణారెడ్డి వారి నుద్దేశించి మాట్లాడారు. వైఎస్సార్సీపీ దొంగలకు వ్యతిరేకంగా తేదేపా జనసేన పోరాడుతున్నాయన్నారు. నిన్న జరిగిన టీడీవీ, జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లిప్యాలెస్, వణికిందన్నారు.రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని అన్నారు.. టీడీపీ, జనసేన చేతులుకలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, అధికారం కోసం కూడా కాదని, 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపామన్నారు.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది అని తెలిపారు. రాష్ట్రపునర్నిరా ్మణానికిప్రజలు చేతులుకలపాలన్నారు.జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వం సంలోకి తీసుకెళ్లారన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత్ బాబు హత్య చేసి ఆ, మతదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారని అన్నారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5తో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించి పేదల కడుపులు కొట్టారన్నారు.. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్ ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారన్నారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడన్నారు.. టీడీపీ జనసేన పొత్తు సూపర్ హిట్ అని, టీడీపీ విన్నింగ్, వైకాపా లూసింగ్ అని అన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అనంతసాగరం

ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుకు ప్రజల్లో విశ్వాసం లేదని, ఆయన నిర్వహి స్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారాన్ని ఎవరూ విశ్వసించడం లేదని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారం భోత్సవాలు నిర్వహించారు. ఉప్పలపాడు గ్రామానికి విచ్చేసిన వ్యవసాయమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ పొదుపు మహిళలను మోసం చేశారన్నారు. 600 హామిలిచ్చి మేనిఫెస్టోను సైతం కనిపిం చనివ్వకుండా చంద్రబాబు చేశారన్నారు. అలాంటి బాబు చెప్పిన హామీలన్ని ఆయన మరిచి పోయారని, ప్రజలందరూ



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

గుర్తుపెట్టుకుని ఆయనకు 23 సీట్లకు పరిమితం చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనేవారని, వ్యవసాయానికి సహాయం అందక అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడ ుతూ ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయడంతో పాటు వారందరిని అన్ని విధాలా ఆదుకుని సంక్షేమాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి వెంట ప్రజలంతా నడిచేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి అందచేస్తున్న ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్‌పిటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి ఎంపీపీ సంపూర్ణమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సున్నా వడ్డీకే రుణాలిచ్చాం..

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులకు అమలు చేస్తున్న పథకాలు- సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆయన ఇక్కడ గురువారం మాట్లాడారు. 2019 ఎన్నికల సమయంలో రూ.12,500 చొప్పన నాలుగు విడతల్లో రూ.50 వేలు రైతాంగానికి అందిస్తామని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాగ్దానం చేశారు. అధి కారంలోకి వచ్చాక దాన్ని రూ. 12,500లు నుంచి రూ.13,500లకు పెంచి.. ఐదేళ్లలో రూ.67,500 రైతుల ఖాతాల్లో జమ చేశారు. వైఎస్ఆర్-పీఎం కిసాన్ పథకం కింద ఐదేళ్లలో రూ. 34,288 కోట్లు రైతులకు సీఎం జగన్ ఆర్థిక సాయం అందజేశారు. తద్వారా ఒక్కో రైతుకు రూ.67,500 అందింది. చంద్రబాబు ప్రభుత్వం చెల్లించకుండా వదిలి వెళ్లిన బకాయిలను సైతం రైతులకు చెల్లించడంతో పాటు ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్‌లో నష్టపరిహారంతో పాటు.. ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నామన్నారు.మేం రైతు భరోసా కేంద్రాలు తెచ్చామన్నారు. ఉచిత పంటల బీమా తెచ్చాం. ఈ- క్రాప్ బుకింగ్ ద్వారా పారదర్శకమైన వ్యవసాయ విధానాన్ని తెచ్చాం. ఉచిత పంటల బీమాతో పాటు వ్యవసాయ సలహా మండలి ఏర్పాటు చేశామన్నారు. సున్నా వడ్డీకే పంట రుణాలు ఇచ్చామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ బకాయిలు ఇచ్చాం. కేంద్రం ప్రకటించని పంటలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. ఇవన్నీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలన్నారు.

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

ప్రజాశక్తి -పొదలకూరు

మండలంలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపటి నుంచి 15వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. అరగంట ముందే విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలకు రావాలని, ఒక నిమిషం ఆలస్య మైన లోపలికి ప్రవేశం ఉండదని అధికారులు సూచిస్తున్నారు. తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసు కున్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.పొదలకూరు పట్టణంలో గేట్ సెంటర్ లోనున్న ప్రభుత్వ జూనియర్



కాలేజీ, శ్రీని వాసపురం లోనున్న కాకతీయ జూనియర్ కాలేజీల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 263 మంది విద్యార్థులు కాకతీయ జూనియర్ కళాశాలలో 191 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. విద్యార్థుల సంఖ్యకు అను గుణంగా బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రైవేటు పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచు తున్నట్లు అధి. కారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ ,కాకతీయ జూని యర్ కళాశాలలో చీఫ్ సూపరిం టెండెంట్లుగా కె లక్ష్మీ నారాయణ, బొలిగర్ల. దొరబాబు డిపార్టు మెంటల్ అధికారలుగా కల్పన, వెంకట కష్టయ్య విధుల్లో ఉంటారు.ప్రైవేటు కేంద్రమైన కాకతీయ కాలేజీలో కూడా ఇన్విజిలేటర్లు గా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉంటారు. అధికారులతో పాటు సిబ్బంది కేంద్రాల్లోకి సెల్ ఫోన్ తీసుకెళ్లడానికి వీల్లేదు. చీఫ్ సూపరింటెండెంట్ ఒక్కరికే కీప్యాడ్ ఫోన్ అనుమతిస్తారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి తీసుకెళ్లకూడదని వారు వెల్లడించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు మండలంలోని విలుకానిపల్లి పంచాయతీలో గురువారం లక్ష్మీపురం గిరిజన కాలనీలో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం వల్లభనేని దామోదర నాయుడు ఆధ్వర్యంలో మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ట ,కాట్రగడ్డ రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ అభయ ఆంజనేయ విగ్రహ ప్రతి ష్టలు జరిగాయి. కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభి లాషుల ఆధ్వర్యంలో నెల్లూరు శ్రీరామ శబరీ క్షేత్ర అర్చక ప్రముఖులు నరేష్ ఆధ్వ ర్యంలో వైభవంగా నిర్వహించారు. లీలవతమ్మ, గుడ్లూరు వెంకయ్య నాయుడు, గుడ్లూరు శ్రీధర్, రంగినేని కిరణ్ , రావూరు సుధీర్ రెడ్డి ఉన్నారు.



పోలింగ్ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే సెక్టోరియల్ అధికారులు వారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను నిశిత పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజకవర్గ ఇఆర్ఒ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సెక్టోరియల్ అధికారులకు ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఉన్నాయా అనే విషయాలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రతి సెక్టోరియల్ అధికారి ఈవిఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ నియమావళిని ప్రతి సెక్టోరియల్ అధికారి పూర్తిస్థాయిలో చదివి ఆకళింపు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కోవూరు తహశీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, రవికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-బిట్రగుంట

రైల్వే కార్మికుల పని ఒత్తిడికి క్రీడలు చాలా అవసరమని విజయవాడ రైల్వే డివిజనల్ అధికారి కట్ట ఆనంద్ పేర్కొన్నారు. బోగోలు మండలం రైల్వే హాస్పిటల్ వెనుక ఉన్న క్రీడా మైదానంలో విజయవాడ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్లను రైల్వే సన్ కార్యదర్శి రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వీకర్త బిట్రగుంట రన్నింగ్ బ్రాంచ్ సెక్రటరీ పి జీవన్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రైల్వే డి, పి ,ఓ అధికారి మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే క్రీడలకు ప్రసిద్ధి కాంచిందని బిట్రగుంట నుండి క్రీడాకారులు రైల్వే ,స్టేట్ గవర్నమెంట్ లలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. బిట్రగుంటను ఒకప్పుడు రైల్వే షెడ్డులో 2000 మంది కార్మికులు పనిచేసే వారిని ,బిట్రగుంటను మినీ ఇంగ్లాండ్ గా పిలిచేవారని పేర్కొన్నారు. జీవన్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ డివిజన్ స్థాయిలో 40 క్రికెట్ టీమ్ లు పాల్గొనాలని, మొదటగా బిట్రగుంట రన్నింగ్ టీమ్, బిట్రగుంట రైల్వే ఇంజనీరింగ్ టీం పాల్గొన్నాయని తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ డివిజనల్ సెక్రటరీ ఆమంచి వెంకటేశ్వర్లు, వర్కింగ్ సెక్రటరీ డేగల శ్రీనివాసులు, బిట్రగుంట ఏడిఎఫ్ జి శ్రీనివాసులు, బిట్రగుంట రైల్వే డాక్టర్ సుధాకర్ రావు ,బిట్రగుంట సంగ్ చైర్మన్ గోవిందరాజులు ,బిట్రగుంట రైల్వే అన్ని శాఖల కార్మికులు, క్రీడాకారులు, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-కోవూరు :చిత్తూరు జిల్లాకు సంతపేట గ్రామానికి చెందిన ఎస్.కె గౌస్ బాషా లేగుంటపాడులో నివాసం ఉంటూ ఇనమడు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని సమాచారం రావడంతో కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తన సిబ్బందితో మెరుపు దాడి నిర్వహించారు. అతని వద్ద నుంచి పది మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలిపారు.